# ప్రపంచీకరణం

ఆరోజు రాత్రి దానయ్యగారు అమెరికా ఇండియాలలో మనవాళ్ళ జీవితాల గురించి, లాభనష్టాలు బేరీజు వేసి నాలుగైదు టాపిక్స్ మీద అనర్గళంగా మాట్లాడారు. ఆయనా నేనూ వాటి చర్చలు కూడా చేసుకున్నామనీ, వాటన్నిటినీ ఒకదాని తర్వాత మరొకటి విషయపరంగా చెప్పుకుందామని, నలభై ఎనిమిది అనే ఎపిసోడులో చెప్పుకున్నాం కదా (ఎపిసోడ్ అనగానే ఉలిక్కిపడకండి టీవీ సీరియల్స్ లాగా, రోజు 596 ఎపిసోడ్స్ రాయబోవటం లేదు) వాటిల్లో ఈ చర్చ నాకిష్టమైన విషయం మీద జరిగింది ఈసారి దాని గురించి మాట్లాడుకుందాం

ఒకానొక ముఖ్యమైన రోజు, ఒక ముఖ్యమైన ముఖ్యమంత్రిగారు ఏ కారణం లేకుండా కరణాల్ని అంటే నిజంగా కరణాల్ని కాదు కరణం పదవుల్ని ఎత్తేశారు అంటే అకారణంగా అని కూడా కాదు, అంత ముఖ్యమైన కారణాలవల్ల కాదని కరణాల గురించి ఎందుకు చెప్పానంటే దాపో దానయ్యగారు మాజీ కరణం కనుక అలాగే ముఖ్యమంత్రుల వాసులు, అంటే ప్రధానమంత్రులు కూడా ఏమీ తక్కువ తినలేదు" ప్రపంచీకరణాన్ని అంటే ప్రపంచమంతా ఎరుగెడుతున్న రోడ్డుని వదిలేసి, వెనక పడదాం పదండి అని వెనకపడ్డారు తరువాత కొన్ని దశాబ్దాలకి, వెనకబడితే వెనకే పోతాం అని ముందుచూపున్న ఇద్దరు పెద్దలు నరసింహావతారం, మదనమోహనావతారం ఎత్తి లిబరలైజేషన్ అనే గ్రీన్ సిగ్నల్‌ని పెట్టి, గ్లోబలైజేషన్ అనే దిశకి దేశాన్ని మళ్ళించారు అది కొంతమందికి బాగానచ్చింది కొంతమందికి కంపరమెత్తించింది మిగతా వాళ్ళకి కొంత కంపరమెత్తించింది కానీ, దాని ఫలితాలు బాగా వున్నట్టు గ్యారంటీ వుంటే అలా అనుకుందామా అని పైకి అనబోయి, "నాట్ షూర్" అని మనసులో అనుకున్నారు

వాళ్ళల్లో ప్రథముడు మన దానయ్యగారు

"ప్రపంచీకరణం అన్న పేరుతో మనదేశంలో వ్యాపారం చేసుకుందామని వస్తున్నాడు అమెరికావాడు వ్యాపారం పేరుతో ముందు వేలు పెడతాడు తర్వాత కాలు తర్వాత రెండొందల పళ్ళ క్రితం బ్రిటిష్‌వాడిలా, వాళ్ళ జెండా పాతేస్తాడు వాడు తెలుసా ఏమిటి వాళ్ళ ఎత్తులు' అన్నాడు దానయ్యగారు.

ఆయిన వదిలిన ఆ బాణం నాకు సూటిగా తగిలింది సరదా కంటున్నాడే

మోరే పెద్దవాడు అనుకున్నాను కాని, ఆయన నిజంగానే నసా వాచా అంటున్నా డని ఆయన ముఖం చూడగానే అర్థమయిపోయింది

అమెరికావాడు నేర్పిన నవ్వుని, ముఖంలో ఒక్కసారి అలా చూపించి "కొంచెం నాకర్థమయ్యేలా చెప్పరూ దానయ్యగారూ" అన్నాను

ఆయన ఒన్నగా నవ్వి, "చెబుతాను. చెబుతాను" అని చెప్పటం ప్రారంభిం చాడు.

"ఈ ప్రపంచీకరణ పేరుతో అమెరికావాడు ఇక్కడ ఎన్నో ఇండస్ట్రీలు పెడతాడు. మనచేత చచ్చేంత చాకిరీచేయించుకుని లాభాలు గడించి అవి దోచుకుని వాళ్ళ దేశం తీసుకుపోతాడు. వాళ్ళు ధనవంతులయిపోతారు.మనం ఇక్కడ ఇలాగే వుండిపోతాం. ఇప్పుడు మనకి తెలివుండి బతికిపోయాం కానీ ఇంతకు ముందులాగా అయితే అప్పుడు బ్రిటిష్‌వాడు చేసిందే వీళ్ళూ చేస్తారు. ఇక్కడ త్వరలో పాడబోయే వాళ్ళ జాతీయగీతం గురించి చెబుతున్నాను"

ఆయన చెప్పేది పూర్తిగా అర్థంచేసుకుని ఒక్క క్షణం ఆగి నెమ్మదిగా అడి గాను. "అయితే ఈ ప్రపంచీకరణ వలన మనకి లాభం లేదంటారా?"

"ఎలావుంటుంది! లాభాలన్నీ బయటికి పోతుంటే" అన్నాడు

"మరి ఈ ప్రపంచీకరణలో చేరిన చైనా కొరియా తైవాన్ సింగపూర్ జపా న్‌లాటి దేశాలు ఆర్థికంగా మనకన్నా కూడా చాల ముందుకు పోయాయి కదా. అమెరికావాడు ఆ దేశాల్ని తమ రాష్ట్రాల్లో కలుపుకున్న ఛాయలుకూడా ఏమీ లేవే" అన్నాను.

"కొన్నాళ్ళు ఆగండి. మీరే చూస్తారుగా" అన్నాడు.

"మీకొక ఉదాహరణ ఇస్తాను మీరు ఇంటెల్ అనే అమెరికన్ కంపెనీ పేరు వినే వుంటారు. ఇంటెల్, కంప్యూటర్‌కి అవసరమైన ప్రాసెసర్ చిప్స్‌ని తయారు చేస్తుంది ఆచిప్స్‌ని చేసే చోటుని ఫాబ్ అంటారు. ఆ కంపెనీ బెంగుళూరులో అలాటి ఫాబ్ ఒకటి పెడుతున్నది అని మాటవరసకి అనుకుందాం. దానికి కావలసిన పెట్టు బడి సైజునిబట్టి ఆరు వందల మిలియన్ల డాలర్లనించీ దాదాపు బిలియన్‌డాలర్ల దాకా అవుతుంది. రెండు వేల నించి ఐదు వేల దాకా ఉద్యోగస్తులు కావాలి. వాళ్ళందర్నీ అమెరికానించీ తీసుకురావటం సాధ్యం కాదు. అంత అవసరమూ లేదు. ఎందుకంటే మనలాగా అమెరికన్లు వందల, వేల సంఖ్యలో బయటి దేశాలలోఎక్కువ కాలం పని చేయటానికిష్టపడరు. అదీకాక వాళ్ళకి ఎక్కువ జీతం ఇవ్వాలి అలాగే బెంగుళూరు లో వాళ్ళు ఫాబ్ పెట్టేముందు పరిశీలించే వాటిల్లోముఖ్యమైనది ఆ ఊళ్ళో నైపుణ్యం సామర్థ్యంకల మనుష్యులు వున్నారా లేదా అనేది ఒకటి కనుక ఆ నిర్ణయం తీసుకు న్నారంటే, ఆ నిపుణులు అక్కడ దొరుకుతారన్న ధైర్యం వాళ్ళకుందన్నమాట. కాబట్టి ఆ వూళ్ళో ఫాబ్ పెట్టటం వల్ల రెండు వేల నించి ఐదు వేల దాకా కొత్త ఉద్యో గాలు వస్తాయి. అంతేకాదు ఫాబ్‌కి అవసరమైన కేబుల్స్, పి.సి. బోర్డులు, మెషీన్ భాగాలు, ట్యూబులూ, పైపులూ, పంపులూ, మోటార్లు, మిగతా ఎలక్ట్రికల్ పరిక రాలు మొదలైన ఎన్నిటినో తయారు చేసే ఆన్సిలరీ ఇండస్ట్రీలు చాల కావాల్సి వస్తా

యి అపిస్సి ఫాట్‌కి దగ్గరలో అందుబాటులో వుండాలి వాటివల్ల మన దేశానికింకా ఎన్నో కొత్త ఉద్యోగాలు వస్తాయి. ఏవో కొన్ని ఇక్కడ దొరకనివి వేరే దేశాలనించీ వస్తాయి కానీ వారికేపిస్సి స్థానికంగా కొనటం చౌక. అంతకు మించి అవి అందుబాటులో కూడా వుండాలి కదా. అందుకని మనవాళ్ళకి దాదాపు ఎనిమిది, పది వేల కొత్త ఉద్యోగాలకి అవకాశం వుంది. దానితోపాటూ వాళ్ళకి ఇళ్ళూ, నిత్యావసరాలకి షాపులు ఇలా మన ఎకానమీకి ఎంతో లాభం"

"మరి మనవాళ్ళు ఒళ్ళు విరుచుకు పనిచేయద్దూ మరి"

నవ్వాను. "అవును. చేయద్దూ మరి. అలా కష్టపడి పనిచేయటంవల్లా ఉత్పత్తి అధికంగా వుండటం వల్లే కదా ఆ దేశాలన్నీ అలా ముందుకుపోతున్నాయి. అంతే కాదు, వాళ్ళు జీతాలు ఇచ్చేది పని చేయటానికి కాదూ. నాకు కానీ, ఒక తెల్ల అమెరికన్‌కి కానీ, జీతం ఎంత పనిచేస్తున్నామూ అన్నదాన్నిబట్టే కానీ, నాకు ఎన్ని డిగ్రీలున్నాయి, నా ఎత్తు ఎంత అన్నదాన్నిబట్టి కాదు కదా. ప్రైవేటు కంపెనీలకి ఉత్పత్తి, నాణ్యత మాత్రమే లాభాలు ఇస్తుంది. మరి పనిచేయకపోతే ఉత్పత్తి ఎలా వృద్ధి అవుతుంది"

"ఆ లాభాలన్నీ వాళ్ళే అమెరికాకి తీసుకుపోతే, మనకి నష్టం కాదూ"

"కాదు. ఆ లాభాల్లో చాల భాగం వ్యాపారాభివృద్ధికి ఇక్కడే ఖర్చు పెట్టాలి మిగతా లాభాల్లో కూడా మనమూ భాగస్వాములం కావచ్చు. ఎందుకంటే, ఆ కంపెనీ స్టాక్‌మార్కెట్‌లో ట్రేడ్ అవుతుంది కనుక. మనమూ షేర్లు కొనుక్కోవచ్చు. ఇప్పుడు స్టాక్ మార్కెట్ అంతా డౌన్లో వుంది కానీ, కంపెనీ లాభాలలో వుంటే స్టాక్ విలువ పెరుగుతుంది. అక్కడ వాళ్ళు పంచుకునే లాభాలు ఇక్కడ మనమూ పంచుకోవచ్చు"

"మరి ఇంటెల్ వాడు తీసుకువెళ్ళేది?"

చిన్నగా నవ్వి అన్నాను "ఇంటెల్ వాడు అంటూ ఎవరూ లేరు. ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కానీ, ఇంకెవరయినా ఎగ్జిక్యూటివ్ కానీ పని చేస్తేనే, లాభాలు చూపిస్తేనే ఉద్యోగాల్లో వుండేది. లేకపోతే ఇంకొక గట్టివాడ్ని పట్టుకొస్తారు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లూ, మీలాంటి షేర్ హోల్డర్లూ. అమెరికన్స్‌తోపాటూ చాలమంది ఇండియన్స్ కూడా తమ స్వశక్తితో కొన్ని కంపెనీలకు ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగానూ, కంపెనీ బోర్డులలో డైరెక్టర్లుగానూ వున్నారు. అంతేకాదు అలాటి కంపెనీలు మన దేశానికి వచ్చినందు వల్ల మన టెక్నికల్ బేస్‌లో కూడా మంచి అభివృద్ధి కనిపిస్తుంది. ఇంకొక విషయం. ఆ తయారుచేసిన చిప్స్ గ్లోబల్ మార్కెట్‌లో అమ్ముతారు కనుక మనకి ఫారెన్ ఎక్స్చేంజి వచ్చే అవకాశాలున్నాయి. కొరియా, చైనా, తైవాన్లలో గత 15 ఏళ్ళుగా జరుగుతున్నదదే. అమెరికాకి జపాన్ జర్మనీలకన్నా ఎక్కువ ట్రేడ్ డెఫిషిట్ వున్నది చైనాతో. అంటే అమెరికానించీ చైనాకి పంపిస్తున్న వస్తువులకన్నా చైనానించి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువుల విలువ చాల ఎక్కువ అని"

"మరి మన ఇండియాలో వున్న కంపెనీలు ఆ పెద్ద కంపెనీల తాకిడికి దివాలా తీయవా?" అడిగాడాయన.

"తియవు. తీస్తాయి. మన కార్లనే తీసుకుందాం. దాదాపు ముప్పై ఏళ్ళపైన సాంకేతికంగా ఏ మార్పులు లేకుండా అవే కార్లను రంగులు మార్చి అమ్మారు. విదేశాల్లో ఈరంగం సాంకేతికంగా ఎంతో ముందుకు పోతుంటే మనం ఎక్కడ వేసిన గొంగళి అక్కడలా వున్నాం. సత్తు తప్ప ఏమీ సత్తులేని మనకార్లు మాత్రం, మూడేళ్ళదాకా బుక్కయిపోయేవి. తర్వాత రకరకాల విదేశీ కార్లు ఇండియాలో తయారవుతున్నప్పుడు ఈ పాత కంపెనీలకి రెండే రెండు మార్గాలున్నాయి. సాంకేతికంగా మంచి కార్లని, విదేశీ కార్లతో పోటీకి నిలిచి చౌకగా, నాణ్యంగా తయారుచెయ్యటం, లేదా ఫాక్టరీలు మూసేసుకుపోవటం. దానివల్ల లాభం ఇండియాలో కార్లు కొనుక్కునే వాళ్ళకి. ఫ్యూయల్ ఎఫిషియన్సీ, ఆటోట్రాన్స్మిషన్ ఎయిర్ కండిషన్‌లలో కొత్త టెక్నాలజీ, పోటీకి నిలిచే నాణ్యత, వాళ్ళ రూపాయికి సరైన విలువ వచ్చాయి. అన్నిటికన్నా మించి, ఈ కంపెనీలకి గ్లోబల్ మార్కెట్‌లో నిలవటానికి అవసరమైన సత్తువ వస్తుంది"

"కొన్ని చిన్న కంపెనీలు ఈ విదేశీ తుపానుకి కొట్టుకుపోవూ..."

"పోవు. మనవాళ్ళకూడా ఆ వస్తువులని నాణ్యతలోనూ ధరలోనూ విదేశీ కంపెనీలకు దగ్గట్టుగా ఉత్పత్తి చేయగలిగితే, ఎక్కడికీ కొట్టుకుపోవు. మన దేశంలో కూడా లేబర్ చౌక కాబట్టి అది అసాధ్యం కాదు కూడాను. ఒకవేళ ఏరంగంలోనైనా, చిన్నవ్యాపారులకు విదేశీ కంపెనీల ధాటినించి రక్షణ కల్పించాలనుకున్నా, ప్రభుత్వానికి ఆ వస్తురంగంలో అలా చేయటం కష్టమేమీ కాదు. చాల దేశాలు అలా చేస్తున్నాయి కూడాను"

"మరి కొంతమందికి, ఈ గ్లోబలీకరణం ఇష్టం లేదు కదా"

"అవును. పని చేయకుండా యాజమాన్యం దగర జీతాలెలా సంపాదించాలా అని చూసే పని దొంగలకూ, రాజకీయ దుర్గంధంతో వాళ్ళకి అండనిచ్చే యూనియన్లకూ, "నాణ్యత", "నిపుణత" అన్నవాటికి అర్థం తెలియకపోయినా, తొందరగా నాలుగు డబ్బులు చేసుకుని మాయమై పోదామనుకునే కొందరు "ఎంటర్‌ప్రైజింగ్" కబోదులకీ, ఇలాటివారి దగ్గరనించి లాభాలు పొందే ప్రజా నాయకులకీ ఈ గ్లోబలీకరణ అంటే పడదు మరి. అప్పనంగా డబ్బులు చేసుకోనివ్వకుండా కష్టపడమని ఈ గ్లోబలీకరణ వాళ్ళని బలి తీసుకుంటుందేమోనని భయం"

దాసయ్యగారు ఆలోచనలో పడ్డాడు. ఈ ప్రపంచీకరణం కన్నా, తను ముందు చేసిన కరణం పనే సుఖంగా వుండేనుకుంటున్నట్టున్నాడు.

* * *